కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి కొప్పుల

జగిత్యాల/ధర్మపురి/పెగడపల్లి, జనవరి 28: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, కేసీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పెగడపల్లి సహకార సంఘం అధ్యక్షుడు వోరుగంటి రమణారావు మంగళవారం ఎరవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

కేసీఆర్‌తో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

కేసీఆర్‌తో వోరుగంటి రమణారావు

పల్లె ప్రకృతి వనాలపై నిర్లక్ష్యం వీడాలి

వెల్గటూర్: ఎండపల్లి మండలం గుల్లకోటలో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి, కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

- నిర్వహణ సక్రమంగా చేపట్టాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

వెల్గటూర్, జనవరి 28: పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలపై నిర్లక్ష్యం వీడి, నిర్వహణ సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎండపల్లి మండలం గుల్లకోట, వెల్గటూర్ మండలం చెగ్యాం, వెల్గటూర్‌లోని పల్లె ప్రకృతి వనం, బృహత్ ప్రకృతి వనం, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పల్లె ప్రకృతి, బృహత్ ప్రకృతి వనాల్లో మొక్కలు పెంచాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠదామాల్లో సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పులి మధుసూదన్, డీపీవో మదన్మోహన్, తహసీల్దార్లు రవికాంత్, ఆర్ శేఖర్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో అనిల్ పాల్గొన్నారు.

వసతి గృహాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి

జగిత్యాల, జనవరి 28: జిల్లాలోని వసతి గృహాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను మరమ్మతులకు తప్పనిసరిగా ఖర్చు చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతుల కోసం కేటాయించిన నిధులను ఏ మేరకు వినియోగించారో, శాఖల వారీగా ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు రాజ్‌కుమార్, సునీత, చిత్రు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

జగిత్యాల/కథలాపూర్/ధర్మపురి, జనవరి 28: యూపీఎస్ వద్దని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేశ్ కోరారు. కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానంపై జారీ చేసిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపీఎస్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్, కోశాధికారి గొల్లపల్లి మహేశ్ గౌడ్, నాయకులు జనార్దన్, బోగ శ్రీనివాస్, బండారి సతీశ్, సిర్ర శ్రీనివాస్, పెద్దూరి శంకర్, కొత్త వంశీ, ప్రవీణ్, నరేశ్, సాయిరెడ్డి, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం బొమ్మెన, తాండ్యాల, తక్కళ్లపెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి సాయిరెడ్డి, శివకృష్ణ, రమేశ్, అంబటి రవి, శంకర్, నాయక్ పాల్గొన్నారు. ధర్మపురిలో టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా కార్యదర్శి బండారి సతీశ్, నాయకులు మ్యాన పవన్‌కుమార్, నందగిరి రాజేశ్, చల్ల కృష్ణ, శ్వేతా రాణి, స్వప్న, రేణుక, మమత, ఆసిన్‌బేగ్, రాజేశ్, మహేశ్, అనిత, సునీత పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ సర్వే

మెట్‌పల్లి, జనవరి 28: మాస్టర్ ప్లాన్ అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ అమలు కోసం పట్టణంలో వచ్చే నెల ఒకటి నుంచి 10వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాలతో డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రోన్ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

కట్నం కోసం వేధించిన అత్తింటివారిపై కేసు

కథలాపూర్, జనవరి 28: కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన గుగ్గిల్ల రమను అదనంగా కట్నం తేవాలని వేధింపులకు గురిచేస్తున్న అత్తింటివారిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పోతారం గ్రామానికి చెందిన గుగ్గిల్ల రమకు మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన బీనవేని అరుణ్‌తో ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు ఉన్నారు. ఇటీవల అదనంగా రూ. 10 లక్షలు కట్నం తేవాలని రమను భర్త అరుణ్, అత్త మీనమ్మ, బావ హరీశ్, తోటి కోడలు రాజ్యలక్ష్మి వేధింపులకు గురి చేశారన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

పైడిపల్లి వాసులతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్

ఆలయానికి ఎమ్మెల్యే విరాళం

వెల్గటూర్, జనవరి 28: వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం రూ. 2 లక్షల విరాళం అందజేశారు. అలాగే, వెల్గటూర్ మాజీ జడ్పీటీసీ గంగుల అశోక్ రూ. లక్ష అందజేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల నగేశ్, ఎంపీటీసీ రాయమల్లు, యాదవ సంఘం నాయకులు నక్క సతీశ్, ఎల్లంల రాయలింగు, సంగ శ్రీనివాస్, యాగండ్ల రాజయ్య, అప్పాల తిరుపతి, సల్ల గంగయ్య, ఐలయ్య, మల్లయ్య, సాయి, గాలి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

SUPER HIT...

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM
Cinépolis సుధ - శాలిబండ 2.10PM
Cinépolis బీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.20,11.00PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
ASIAN సీపీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
GPK జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
సినీస్టానెట్ ఎ/సి - కొంపల్లి 10.40PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
మీరజ్ సినిమాస్ - బిలీనుభీనగర్ 10.30PM
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 4.40PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
జెపి ఎ/సి - చందానగర్ 1.45,10.40PM
పీవిఆర్ యస్2 - వరంగల్
పీవిఆర్ వేణుమాల్ - నిమాజాబాద్
పీవిఆర్ జీపన్ రెడ్డి - ఆర్మూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC వెంకటేశ్వర - గద్వాల్
మీరజ్ ఎ/సి - రాయచూర్